

పిడుగుపాటుకు ఆరు మేకలు మృత్యువాత

నవతెలంగాణ-గండీడ్

ఉరుములు మెరుపులతో కూడిన గాలివానకు పిడుగు పడింది. దీంతో ఆరు మేకలు మృత్యువాత పడ్డాయి. సంఘటన బుధవారం మండల పరిధిలోని సాలార్ నగర్ గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఈడిగి చెన్నయ్యగౌడ్ సాలార్ నగర్ ప్రాజెక్టు దగ్గరలో ఉన్న పొలంలో మేకలపై పిడుగు పడడంతో ఆరు మేకలు మృతి చెందినట్లు తెలిపారు.ఆరు మేకల విలువ సుమారు రూ. 80. వేలు ఉంటుందన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 1 జూన్ 2023



ఆశ..నిరాశ

మాకు వయసు మీరిపోతుంది. 2008లో డీఎస్సీ రాశాము. 15ఏండ్లు కావస్తోంది. ఇంకెన్నడు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల భర్తీ చేపడతారు.సుప్రీంకోర్టు సైతం డీఎస్సీ రాసిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు తీర్పు చెప్పింది. అయినా తెలంగాణ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ఉన్నత చదువులు చదివి కుటుంబాలను పోషిస్తారనుకున్న అమ్మ నాన్నల ఆశలు ఆడిఆశలుగా మారుతున్నాయని డీఎస్సీ రాసిన అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- మాకు న్యాయం చేయండి
- ఉద్యోగం కోసం 15 ఏండ్లుగా నిరీక్షణ
- కోర్టు తీర్పు బేఖాతర్
- వయసు మీరుతున్న కనికరం చూపని పాలకులు
- అప్పుల్లో కూరుకుపోతున్న 2008 డీఎస్సీ అభ్యర్థులు



(ఫైల్ ఫోటో)

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉపాధ్యాయ ఉద్యోగం అంటేనే సమాజంలో ఒక గౌరవం. ఉన్నత విలువలను విద్యార్థులకు తెలియ జేస్తూ... వారిని ఉన్నత శిఖరాలకు ఎదిగించే ఉపాధ్యాయ అభ్యర్థులకే కష్టాలోచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో 2008న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం బీఈడీ, డీఈడీ చదివిన ఇద్దరూ... అర్హులే. ముఖ్యంగా టీటీసీ అభ్యర్థులకు 30 శాతం ఉద్యోగాలను కేటాయించాలన్న ఉద్దేశ్యంతో జీవో నెంబరు 28ని తీసుకొచ్చింది. నోటిఫికేషన్ తర్వాత వచ్చిన జీవో కోసం పరీక్ష తేదీని పెంచారు. పరీక్షా పలితాలు సైతం విడదల చేశారు. అయితే నోటిఫికేషన్ వచ్చిన తర్వాత తీసొకొచ్చిన జీవోలు చెల్లవని ప్రభుత్వానికి తెలిసినా... జీవో తీసుక రావడంతో బీఈడీ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2008 డిసెంబరు 6న నోటిఫికేషన్ ప్రకారం ఫలితాలు ప్రకటించి కౌన్సిలింగ్ నిర్వహించారు. టీటీసీ అభ్యర్థులు జీవో నెంబరు అమలు విషయంలో సవాల్ చేస్తూ... న్యాయ స్థానానికి వెల్లారు. ప్రభుత్వాన్ని పరలించమని కోర్టు సూచన చేసింది. కోర్టుల సూచనలు సలహాలు ఏవీ పట్టని కొంత మంది టీటీసీ అభ్యర్థులు కౌన్సిలింగ్ సెంటర్లపై దాడులు నిర్వహించారు. దీంతో కౌన్సిలింగ్‌ను ఆపాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చింది. బీఈడీ అభ్యర్థులు సైతం 28 జీవో పట్ల జరుగుతున్న అన్యాయంపై కోర్టులో సవాల్ చేశారు. హైకోర్టులో త్రిసభ్య కమిటీ అర్థంతరంగా ఇచ్చిన జీవో నెంబరు 28ని నిలుపుదల చేస్తూ... స్టే ఇచ్చింది. కోర్టుల తీర్పులకు లోబడి నియామకాలు జరపాల్సి ఉంది. 30 శాతం టీటీసి వారికి 70 శాతంలో బిఇడి, టీటిసి వారికి అవకాశం ఉంటుంది. 27 సెప్టెంబరు 27 ఇచ్చిన తీర్పు ప్రకారం టీటీసి వారికి 30 శాతం కెటాయించింది. ఇంకా 1817 పోస్టులు మిగిలాయి. వీటిని బీఈడీ వారి చేత భర్తీ చేయాల్సింది. అయితే బ్యాక్‌లాక్ పోస్టులు, ఎజెన్సీ పోస్టుల విషయంలో ఎటువంటి నిర్ణయం లేదన్న కారణంతో ఈ పోస్టులను భర్తీ చేయడం లేదని వారు ఆరోపించారు. ముఖ్యంగా ఉన్న పోస్టుల కంటే అభ్యర్థులు తక్కువే ఉన్నారు. తెలంగాణలో మొత్తం 1200 మంది 2008 డీఎస్సీ అభ్యర్థులున్నారు. ఉమ్మడి జిల్లాలో 150 ఉన్నారు. అయితే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలోనే వైఫల్యం ఉందని పలువురు ఉపాధ్యాయ నాయకులు విమర్శించారు.



(ఫైల్ ఫోటో)

2008 డీఎస్సీ అభ్యర్థులపై వివక్ష



అప్పులు చేసి ఉన్నత చదువులు చదివాను. ఉద్యోగం వస్తోం దని కలలు కన్నాను. అయితే చదువుకోసం తెచ్చిన అప్పులు పెరుగుతున్నాయి. తప్ప ఉద్యోగం రావడం లేదు.ఎంతో మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న రాష్ట్ర నాయకులు 2008 డీఎస్సీ అభ్యర్థులపై ఎందుకు వివక్ష చూపుతున్నారో అర్థం కావడం లేదు.

రమేష్, 2008 డీఎస్సీ అభ్యర్థి

కుటుంబాలు భారం అవుతున్నాయి



మేము డీఎస్సీ రాసి 15 ఏండ్లు కావస్తోంది. ఎప్పటికైనా ఉద్యోగం వస్తోందని ఆశ పడ్డాం. ఆశలు సన్నగిల్లుతున్నాయి.మాకు వయసు పెరిగిపోతుంది. కుటుంబ పోషణ భారంగా మారింది. కోర్టులు చెప్పిన తీర్పును అమలు చేసి మాకు న్యాయం చేయాలి. లేనిచో మాకు ఆత్మ హత్యలే శరణ్యం.

నరేష్ ,2008 డీఎస్సీ అభ్యర్థి, తెలకపల్లి

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండలంలోని గౌత పూర్ గ్రామానికి చెందిన బర్రె కృష్ణ కొద్ది రోజుల క్రితం మరణించారు. బర్రె కృష్ణమృతికి సంతాపం తెలిపిన జడ్చర్ల టిఆర్ఎస్ చించోడ్ అభిమన్యు రెడ్డి బుధవారం బర్రె కృష్ణ కూతుళ్ల ఇద్దరి పేరున బాలానగర్ మండల వైస్ ఎంపీపీ వడ్ల వెంకటా చారి,బాలానగర్ రైతు సమితి అధ్యక్షులు కమ్మదానం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకులో మరియు రూ. లక్ష ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌతపూర్ గ్రామ సర్పంచ్ రమేష్ ,వార్డు సభ్యులు తాళ్ల ప్రకాష్ గౌడ్,కమ్మదనం శ్రీనివాస్ రెడ్డి, బర్రె యాదయ్య,సతీష్ కుమార్ రెడ్డి,బర్రె గోపి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-గండీడ్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికిముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ఫలితాలను సాధించిందని, మన ప్రగతిని దేశ నలుమూలల వ్యాపించే విధంగా అద్భుతంగా జూన్ 2 నుండి 22 వరకు నిర్వహించే తెలంగాణ అవతరణ ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను సూచించారు.అనంతరం



మండల పరిధిలోని చెలిమిల్ల గ్రామంలో నాభిశిల, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్మాణానికి 25.వేలు విరాళాన్ని అందించారు.కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ఎంపీపీఈశ్వరయ్య గౌడ్,తహసిల్దార్ జ్యోతి,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,ఎంపిఓ శంకర్ నాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,ఉప్పరి గోపాల్, వివిధ గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జూన్ 2 న సోనియా గాంధీకి పాలాభిషేకం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా టీపీసీసీ పిలుపు మేరకు ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను నెరవేర్చిన తెలంగాణ తల్లి శ్రీమతి. సోనియాగాంధీ గారికి అన్ని మండల కేంద్రాలలో పాలాభిషేకం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధు సూదన్ రెడ్డి పార్టీ శ్రేణులకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున మండల కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించి, శ్రీమతి సోనియా గాంధీ గారికి కృతజ్ఞత తెలియజేయాలని వారు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమాలలో ఆయా మండలాల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సేవాదళ్ యూత్ కాంగ్రెస్, విద్యార్థి, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి



నవతెలంగాణ - బాలానగర్

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల మూడవ తేదీన రైతు వేదికల వద్ద రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాదేశాలనుసారం బుధవారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి పెద్దయ్యపల్లి పలు రైతు వేదిక భవనాలను పరిశీలించారు.రైతులకు మూడో తేదీన పలు సూచనలు సలహాలు సందేశాలు వద్ద ఇవ్వనున్నట్లు అన్నారు. ఈ రైతు వేదికల వద్ద ధాన్యం కొనుగోలు ఉన్నప్పటికీ రైతులు సూచనలను సలహాలకు హాజరు కావాల్సిందిగా పిలుపునిచ్చారు.వారి వెంట మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు పలువురు అధికారులు ఉన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లకు సిద్ధం

నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఘనమైన పండుగ వాతావరణంల తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కోరంబోని నరసింహులు తెలిపారు. బుధవారం శిల్పారామంలో ఆయన పరిశీలించి ఏర్పాట్లను ప్రత్యక్షంగా చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు 5 జూన్ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాన్ని శిల్పారామంలో నిర్వహిస్తామన్నారు. ముఖ్య నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ షఫీ, అంజద్ ఖాన్, కిషన్ పవార్, సంజు భట్ శిల్పారామం సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

పొగాకు కు దూరంగా ఉండాలి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

పొగగుకు దూరంగా ఉండాలని వైద్యాధికారి ఇస్మాయిల్ అన్నారు. పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య చికిత్స కు వచ్చిన పేషెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ పొగాకు వాడకూడదని పొగాకు వాడితే వచ్చే దుష్ప్రభావాల గురించి వివరించారు పొగాకు వాడితే నోటి క్యాన్సర్ గొంతు క్యాన్సర్ ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారుపొగాకు వాడకుండా ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు.పొగాకు బదులు బలమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు బాలరాజ్ స్టాఫ్ నర్స్ రోజ్లిన్ ఉన్నారు.

క్రీడా పాలసీ వల్లే క్రీడల్లో తెలంగాణ నెంబర్ 1

- అమెరికాలో జరిగే ప్రపంచ కరాటే ఛాంపియన్ షిప్‌కు ఎంపిక
- క్రీడాకారులను అభినందినలు
- మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్రంలో ప్రవేశపెట్టిన క్రీడా పాలసీ కారణంగా క్రీడల్లో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటూ వారు ప్రపంచ స్థాయి క్రీడల్లో రాణించేందుకు తోడ్పాటునందిస్తోందన్నారు. బుధవారం తమ క్యాంపు కార్యాలయంలో వారిని అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన 15 మంది కరాటే క్రీడాకారులు జూన్ 29 నుంచి జులై 1 వరకు అమెరికాలో జరిగే ప్రపంచ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపికైన తరుణంలో... థాయిలాండ్, మలేషియాలో వారం రోజుల పాటు జరిగే సన్నాహక శిబిరానికి 18 మంది కరాటే బృందం సభ్యులు ఇవాళ రాత్రి బ్యాంగ్ కాక్ తరలి విజయంతో తిరిగి రావాలని సూచించారు.వారం రోజుల పాటు జరిగే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ప్రపంచ ఛాంపియన్ షిప్ లో పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ క్రీడా పాలసీ ద్వారా అనేక మంది మెరికల్లాంటి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశం గర్వపడేలా చేశారని అన్నారు. నిఖత్ జరీన్ అంతర్జాతీయ స్థాయిలో ఛాంపియన్ గా నిలిచిన తరుణంలో డీఎస్పీ స్థాయి ఉద్యోగం, జూబ్లీహిల్స్ లో రూ. 20 కోట్ల విలువైన 600 గజాల విలువైన ఇంటి స్థలం అందించి అండగా నిలిచామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిఖత్, ఇషా సింగ్ వంటి అనేకమంది మెరికల్లాంటి క్రీడాకారులు అంతర్జాతీయంగా రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చారని... క్రీడల్లో రాణించే ఏ క్రీడాకారునికైనా ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కోచ్ రవి, కెప్టెన్ లక్ష్మీ తెలంగాణకు చెందిన సహదేవ్, సాజిదా, రవి సహా 15 మంది క్రీడాకారులను మంత్రి ఘనంగా సత్కరించారు. ముడా చైర్మన్ గంజి వెంకన్న మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, ముడా డైరెక్టర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

'బట్టి విక్రమార్క కేవలం రాజకీయ ఉనికి కోసం యాత్ర '

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే, డాక్టర్ ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు పిచ్చిపట్టినట్లుగా మాట్లాడుతున్నారు .బట్టి విక్రమార్క కేవలం రాజకీయ ఉనికి కోసం యాత్రఅచ్చంపేలో 30కోట్ల అభివృద్ధి పనులు అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కృతజ్ఞతలు చాటాం. సీఎం, నాయకులది ప్రజా సంక్షేమం దిశగా చర్యలు మీడియాలో ఉండాలని సీఎం, కేటీఆర్, హరీష్ లపై ఆరోపణలు ఇలా మాట్లాడటానికి బుద్ధి ఉండాలి పొర్లు దండాల యాత్రలు ఎవరూ నమ్మరన్నారు.రేవంత్ తో పోటీ కోసం యాత్ర ఎవరూ పట్టించుకోవడం లేదు సీఎంపై మాట్లాడిన



మాటలకు క్షమాపణ చెప్పి అడుగుపెట్టాలన్నారు. నోటొకొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు కర్రుకాల్చి వాత పెడుతరు కాంగ్రెస్ లో ఎంతమంది ముఖ్య మంత్రులు అవుతరని నాయకులు లేని పార్టీ కాంగ్రెస్ సెంచరీ సాధించి ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తాం విజ్ఞతతో ప్రతిపక్ష పార్టీల విమర్శలు తిప్పికొట్టాలి. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నామన్నారు. జిల్లాలు, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు, మెడికల్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు జూన్ 6న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి సీఎం రాకఈ నెల 6న సీఎం కలెక్టరేట్, ఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తారు. నాగర్‌కర్నూల్ దిశ మారుస్తుందన్నారు. 1.50లక్ష మంది హాజరవుతారు అచ్చంపేటలో బీఆర్ఎస్ సభను అడ్డుకునే ప్రయత్నం2018లో కనకాల మైసమ్మ గుడి వద్ద నామినేషన్ పత్రాలకు పూజలు చేస్తుంటే గందరగోళం చేసే ప్రయత్నంరాబర్ట్ వాద్రా సంస్థ డిబీర్స్ కు కాంట్రాక్టు ఇస్తే వంశీకృష్ణ మాట్లాడలేదు అమ్రాబాద్, పదర ప్రజలను ఆందోళనకు గురిచేసే చర్యలు పాల్గొన్న జెడ్పి చైర్మన్ శాంతికుమారి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, జెడ్పీటీసీ రాంబాబు, నాయకులు ఈశ్వర్ రెడ్డి, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసు కోర్టులో ఉండగానే సర్వే కోసం భూమి పైకి వెళ్లినా రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ధరణి పోర్టల్ పట్టాదారుడి భూమి పైకి కోర్టు వాయిదా ఉండగానే బుధవారం రెవెన్యూ అధికారులు సర్వే కోసం భూమి పైకి వెళ్ళిన ఘటన మహబూబ్ నగర్ రూరల్ మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని గాజులపేట గ్రామ శివారులో నాగులపల్లి శ్రీనివాసులు గల పది గుంటల భూమిపైకి తహసీల్దార్ పాండు ,ఆర్ఐ క్రాంతి బృందం సర్వే కోసం వెళ్లారు. అక్కడే ఉన్న పట్టాదారుడు ఈ భూమిని మేము కొనుగోలు చేశామని చెప్పారు. ఒక్కసారి రైతుబంధు కూడా వచ్చిందని అధికారులకు గుర్తుచేశారు. అధికారులు మాత్రం గతంలో ఈ భూమిని ప్రభుత్వానికి అమ్మినట్లు సాదాకాయడం చూపించారు.ఇదే విషయంపై కోర్టులో కేసు నడుస్తుందని జూన్లో 7న వాయిదా ఉన్నట్టు వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతుల నుంచి గట్టిగా వ్యతిరేకత రావడంతో ఏమి చేయలేని రెవెన్యూ అధికారులు తిరిగి వెళ్లిపోయినట్లు రైతు నాగులపల్లి శ్రీనివాసులు తెలిపారు. మా భూమిని స్వాధీనం చేసుకొని ప్లాట్లు చేసుకొని ప్రభుత్వం అమ్ముకుంటుందని విషయం మాతో చెప్పడం అన్యాయం మనీ వారు ఆరోపించారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చట్టం ప్రకారం వాస్తవాలను తెలుసుకొని రైతులకు అన్యాయం చేయొద్దని వారు వేడుకున్నారు.

ప్రభుత్వం అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలకు గుణపాఠం చెప్పాలి

- కొల్లాపూర్ నియోజక ప్రజలు చైతన్యవంతులు
- సీఎల్పీ నేత మల్లుబట్టి విక్రమార్క



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పేద ప్రజల నమ్మకాన్ని తాకట్టు పెట్టి పబ్బం గడుపుకుంటున్నా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పాతర పెట్టాలని అలాగే అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని కొల్లాపూర్ నియోజక ప్రజలు చైతన్యవంతులని సెల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్క్ పాదయాత్ర రెండవ రోజు పెద్దకొత్తపల్లి మండలం కేంద్రం నుంచి పెదకారపాముల, దేవినేనిపల్లి గ్రామాలకు చేరుకుంది. ఆయన వెంట సీఎల్పీ ఉపాధ్యక్షుడు మల్లురవి. టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఉన్నారు. దేదినేని పల్లిలో గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో నమ్మకంతో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి బీఫామ్ ఇస్తే లక్షలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఓటు వేసి గెలిపిస్తే ,గెలిచిన మూడు నెలలకే కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా కేసీఆర్ కు అమ్ముడుపోయి ప్రజాస్వామ్య ద్రోహిగా మిగిలిపోయారని ఆయన దుయ్యబట్టారు. కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు చైతన్యవంతులని 2024



ఎన్నికలలో తగిన ప్రజాస్వామ్య ద్రోహులకు పార్టీ ఫిరాయిం చిన వారికి తగిన గుణపాఠం చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్ల వరకు కాంగ్రెస్ పార్టీ గెలిచి స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఒకే ఇంట్లో ఉన్న వృద్ధులకు ఇద్దరికీ పింఛన్లు ఇస్తుందని, 9 నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్, ఒక మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాలపిరు, ముష్టి పల్లి సర్పంచ్ నాగమ్మ కురుమయ్య ,రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన



వనపర్తి : మల్లయోధులకు మద్దతుగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ కాలనీలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి జరుగుతున్న ఢిల్లీ జంతర్ మంతర్ రెస్లర్లను కాపాడాలని వారి మీద జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాముడి పేరుతో అధికారంలోకి వచ్చిన రావణాపాలన కొనసాగిస్తున్నారు అన్నారు న్యాయమైన పోరాటాన్ని కొనసాగిస్తున్న మల్లయోధులపై అణచివేత ధోరణితో వ్యవహరిస్తున్నారే తప్ప బిజెపి ఎంపీ బ్రిజ్భూషణ్ చరణ్ సింగ్ ఎంపీ పదవి నుంచి తొలగించడం లేదు అరెస్టు చేయడం లేదన్నారు మల్లయోధులకు న్యాయం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం డిమాండ్ చేస్తుంది. మల్ల యోధులకు న్యాయం జరిగేంతవరకు కృషి చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో సుశీల,రంజాబి,శోభ ,పార్వతి భవాని ,దివ్య ,నందిని తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఉత్సవాలు నిర్వహించాలి

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3వ తేదీన జరిగే రైతు దినోత్సవం వేడుకలు జిల్లాలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం నాగవరం తాండా రైతు వేదిక దగ్గర ఏర్పాట్లను కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి పర్యవేక్షించారు. రైతు వేదికలో రైతు దినోత్సవ సంబరాలపై అధికారులతో సమీక్ష నిర్వహి ంచి ఏర్పాట్ల పై దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని విశ్లేషించి పంట కాలాన్ని ఒక రోజు ముందుకు జరపడం పై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం రైతు దినోత్సవం రోజు ఉంటుందన్నారు. ఒకప్పుడు తెలంగాణ రైతులు బీడుపారి మన ప్రాంతం గుండానే కృష్ణ గోదావరి పారుతూ తెలంగాణ ప్రాంతానికి సాగు, తాగు నీరు దొరికేది కాద న్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించాక ప్రశ్నించే గొంతు కలకు తాళం వేస్తూ కల్వకుర్తి లిఫ్ట్, కాళేశ్వరం, తుమ్మిళ్ళ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ఎన్నో పనులు పూర్తి చేసుకొని తెలంగాణ రైతాంగానికి సాగు నీరు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు ఇస్తున్నామన్నారు. త్వరలో పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసి సస్యశ్యామలం కాబోతుందని ఇలాంటి విజయాలను గడచిన తొమ్మిది సంవత్సరాల్లో సాధించి పదో సంవత్సరంలో అడుగిడుచున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను రైతు దినోత్సవ వేడుకల నుండే ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. ఒకే రోజు అన్ని రైతు వేదికల్లో సంబు రాలు ఘనంగా జరగాలని అధికారులను సూచించారు. 5 వేల మంది రైతులకు సరిపడ అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ఉత్సవాలకు వచ్చే రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ లలో, నడుచుకుంటూ డప్పు, నృత్యాలతో ర్యాలీగా రానున్నట్లు తెలిపారు. రైతులకు కూర్చోడానికి చలువ నీడ, తాగు నీరు, భోజనాలు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. రైతువేదికను అందంగా అలంక రించాలని మామిడి తోరణాలతో పండగ వాతా వరణం



సృష్టించాలని సూచించారు. రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ సాయి చంద్, కలెక్టర్ తేజస్ నందలాల్ ప వార్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, కో ఆపరేటివ్ అధికారిణి కాలిక్రాంతి ఉన్నారు.





దాడి చేసిన వారిపై.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూరు : గద్వాలలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాల యం పై అలాగే బీమ్ నగర్ లో ఉన్న శ్రీనివాస అపార్ట్మెంట్ గొంగళ్ల రంజిత్ కుమార్ వాహనాలపై దారుణంగా దాడి చేసిన టీఆర్ఎస్ నాయకులు , వారి అనుచరులను అరెస్టు చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ , నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసి ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సంఘటనపై కలెక్టర్ కార్యాలయంలోని ఏవో యాదగిరితో పాటు ఎస్పీ సృజనకి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో బహుజన వాదాన్ని బలోపేతం చేసేందుకు ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీ పేద వర్గాలను ఐక్యమత్యం చేస్తూ ప్రశ్నించే గొంతుకగా ప్రజల పక్షాన నిలబడి రెండు కుటుంబాల అవినీతి అన్యాయాలు అరాచకాలపై ప్రశ్నిస్తున్నందుకు కక్ష్యకట్టి పథకం ప్రకారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం, అలాగే మూడు వాహనాలపై దాడి చేశారని ఆరోపించారు. నడిగడ్డ ప్రాంతంలో బహుజన వాదం ఎదుగుతుందన్న భయంతో బండ్ల రాజకీయం పునాదులు కదులుతుండడంతో మా ఓటమి ఖాయమని ఏదో రకంగా భయభ్రాంతులకు గురిచేస్తే ప్రశ్నించడం మానేస్తారని ఊహాగానాలతో ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు రంగస్వామి,వెంకట్రాములు,అవనిశ్రీ, వీరేష్ యాదవ్, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, అంజనేయులు కార్యదర్శి రాము,గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్, మల్దకల్ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, నజుముల్లా, కార్యదర్శి తిమ్మప్ప,కే.టి.దొడ్డి మండల నాయకులు అంజి, భీమన్ గౌడ్, రాము, ఎల్లేష్,దస్తగిరి గౌడ్,నాయకులు జగదీష్ ఆశన్న,లక్ష్మన్న, శాంతన్న నేతన్న, ఏసన్న, తిరుమలేష్, కే. పిఆర్. రామకృష్ణ, ఉల్లిగెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం



కొత్తకోట : ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ ఆలయం కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన చిన్న కిష్టయ్యనాయుడిని ఘనంగా సన్మాని ంచారు. బుధ వారం జోగులాంబ సన్నిధిలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్ర మంలో వాల్మీకి సంఘం ఉమ్మడి కొత్తకోట, మధనాపురం మండలాల వాల్మీకి సంఘం అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భీమన్న నాయుడు పాల్గొని ఆలయ కమిటీ చైర్మన్ ను కలిసి పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా భీమన్న నాయుడు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గద్వాల జిల్లాలో వాల్మీకులను గుర్తించి జోగులాంబ ఆలయ కమిటీ చైర్మన్‌గా వాల్మీకులకు అవకాశం ఇవ్వడం ఎంతో సంతోష కరమని అన్నారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వేడుకల్లో.. ఎమ్మెల్యే బీరం



వీపనగండ్ల : మండలంలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన చిన్న బీరయ్య ఆహ్వానం మేరకు.. ఆయన కుమారుడు విజయ్,జ్యోతిల వివాహ వేడుకల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన నారాయణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ కుమార్తె పుష్పాలంకరణకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు , తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ , నాయకులు సుదర్శన్ రెడ్డి , రజాక్ తదితరులు పాల్గొన్నారు.

అటహాసంగా నిర్వహించేందుకు సన్నహాలు చేయాలి

- నాగవరం తండా రైతు వేదికలను సందర్శించిన కలెక్టర్

నవ తెలంగాణ - వనపర్తి



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3న రైతు దినోత్సవం వేడుకలు జిల్లాలో అట్టహాసంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయం నాగవరం తండా రైతు వేదికలో రైతు దినోత్సవ సంబరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్ల పై దిశా నిర్దేశం చేశారు. నాగావరం తాండా రైతు వేదికలో జరిగే ఉత్సవాలకు క్లస్టర్ నుండి 5 వేల మంది రైతులకు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ఉత్సవాలకు వచ్చే రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ లలో, నడుచుకుంటూ డప్పు, బ్యాండ్ లతో వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. రైతులకు కూర్చోడానికి చలువ నీడ, తాగు నీరు, భోజనాలు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. రైతు వేదికను అందంగా అలంకరించాలని, ఎడ్ల బండి తో వచ్చే వారికి ఎడ్లకు తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. వేదిక ఏర్పాట్లు, అలంకరణ ఏర్పాట్లు, భోజనాలు తదితర అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, కో ఆపరేటివ్ అధికారిణి కాలి క్రాంతి తదితరులు ఉన్నారు.

పీపుల్స్ మార్చ్‌లో కాంగ్రెస్ నాయకులు



వీపనగండ్ల : కొల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు ఆదేశాల మేరకు.. వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, నాయకులు పాదయాత్రలో పాలొ న్నారు. వీపనగండ్లలో నెలకొన్న సమస్యలు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లినట్లు డాక్టర్ గోదల బీరయ్య పేర్కొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎంపీపీ

వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర దశాబ్దీ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ కమలేశ్వరరావు కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు మండల స్థాయి అధికారులకు రాష్ట్ర దశాబ్దీ ఉత్సవాలపై సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడు తూ జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా 21 రోజులపాటు గ్రామా ల్లో 9 సంవత్సరాల్లో చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి పను లను ప్రజలకు వివరిం చాలన్నారు. రైతు వేదికలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. జూన్ 3న చెరువు కట్టల వద్ద బతుకమ్మ సంబురాలు నిర్వహించి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలన్నారు. రోజు ఒక్కొక్క శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో కార్యక్రమాలు చేప ట్టాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్లను సన్మాని ంచాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో కలిసి దశాబ్దీ ఉత్స వాలను జయప్రదం చేయాలని పిలు పునిచ్చారు . కార్యక్ర మంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి, ఎంపీడీవో కథలప్ప, తాహసీల్దార్ పాండు నాయక్, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, సర్పంచులు నరసి ంహారెడ్డి, అంజయ్య నాయక్, రాణి, రాంచందర్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు డాక్టర్ రాజశేఖర్ , డా కేశ్వర్ గౌడ్, ఏపీవో శేఖర్ గౌడ్, ప్రభు, ఎంపీఓ భద్రీనాథ్ , పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, నరేష్ , ఏ ఈ ఓ లు మానస, రజిత, శివ, మోహన్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలు అందించాలి



వీపనగండ్ల : ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో గర్భిణులు, బాలింతలు, ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, సూపర్వైజర్లు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- డీఎస్పీ కే. సత్యనారాయణ

ఊట్కూర్ : నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం అని నారాయణపేట డీఎస్పీ కే సత్యనారాయణ అన్నారు. మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో సాయంత్రం 6 గంటలకు సీఐ సీతయ్య ఆధ్వ ర్యంలో సీఐలు ఇద్దరూ, ఎస్ఐ -ఆరుగురు, ఏ ఎస్ఐ - నలుగురు, హెచ్ సీ లు నలుగురు, పీసీలు 40, స్పెషల్ పార్టీ సిబ్బంది మొత్తం 60మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. మొత్తం 06 విభాగాలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించి కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి వారిపై గతంలో ఏదైనా నేరాలు ఉన్నాయా అనే విషయాన్ని చెక్ చేసి 120 ఇళ్లను సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చూయించి తమ వాహనాలను తీసుకపోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడంపై, ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిం చిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారి పట్ల చట్టప రమైన కఠిన చర్యలు తీసుకుం టాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలి పారు. ప్రజలు, మహిళలు ఆపద సమ యంలో, ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక లాపాలకు పాల్పడిన, యువ కులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన, వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు.



వ్యాపా ర సముదాయాల దగ్గర, కాలనీలలో, గ్రామా లలో మరింత స్వీయ రక్షణకు సీసీ. కెమెరాలను అమర్చు కోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటు ందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి అయినా, అమ్మా యిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘిక కార్యక లాపాలు నిర్వహించడానికి భయపడతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డిఎస్పి గారు తెలిపారు. మీ కాలనీలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెం టనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతా మన్నారు. తనిఖీలు నిర్వహి ంచడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ లు సీతయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సైలు రమేష్, అబ్జాల్, పర్వ తాలు, విక్రమ్, విజయ భాస్కర్, నరేందర్, గ్రామ సర్పంచ్ సుమంగళి, జెడ్పీటీసీ అశోక్ గౌడ్,ఎంపీటీసీ రవి, ప్రజలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

బీఎల్‌ఓల బకాయి డబ్బులు చెల్లించాలని నిరసన

నవతెలంగాణ- తెలకపల్లి

నాలుగు సంవత్సరాలుగా బిఎల్వోలు పనిచేసిన బకాయి డబ్బులు చెల్లించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు బిఎల్వోలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా సీఐటీయూ నాయకురాలు డి చంద్రకళ మాట్లాడుతూ బీఎల్ఓ డ్యూటీలు నిర్వహించిన గత 4 సంవత్సరాలుగా ఎలాంటి వేతనం ఇవ్వలేదని మళ్లీ స్పెషల్ డ్రైవ్ పేరిట పనులు చెబుతున్నారని ఆయన వ్యక్తం చేశారు.బకాయి పడ్డ డబ్బులను వెంటనే ఇప్పించాలని బిఎల్ఓ మీటింగులకు వచ్చిన ప్రతిసారి టీఏ,డిఏలు ఇవ్వాలని ఇచ్చేటువంటి హానరోరియం ఎప్పటికప్పుడు నెలవారి అకౌంట్లో వేయాలని బిఎల్ఓ లకు మీసేవ కేంద్రాల వారికి కలిపి సమావేశం నిర్వహించాలని బిఎల్వోలు సర్వే కెళ్ళినప్పుడు వీఆర్ఏలు తోడుగా రావాలని వారు కోరారు. వారం రోజులలో బకాయిలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున బీఎల్ఓ లందరిని కలుపుకొని ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గోపాస్ లక్ష్మణ్, బీఎల్వోలు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజ్
- జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ శాంత కుమారి
- ప్రతి కార్యక్రమంలో ప్రజలను భారీగా భాగస్వామ్యం చేయాలి
- తొమ్మిదేళ్ళ కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చేప్పండి
- ప్రతి రంగంలో నాటి, నేటి ప్రగతిని ప్రజలకు కరప్రత్రాలు ఫోటోలతో వివరించండి
- అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి : కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి
- పండగ వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలి జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

తొమ్మిదేళ్ల నాగర్ కర్నూలు జిల్లా ప్రగతి ప్రస్థానాన్ని యావత్ ప్రజానీకానికి తెలియజేస్తూ.. తొమ్మిదేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు మరోసారి గుర్తుచేస్తూ.. స్వరాష్ట్రం కోసం తెలంగాణ అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను అట్టహాసంగా.. అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజ్ అన్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాలపై బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల, జిల్లా స్థాయి అధికారులతో అవగాహన సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంత కుమారి కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డిలు హాజరై దిశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. జూన్ 2 నుంచి 21 రోజుల పాటు జరగనున్న ఈ వేడుకల్లో రోజుకో శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలను అన్ని నియోజకవర్గస్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. ఘనమైన చరిత్ర ఉన్న నాగర్ కర్నూలు జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజ్ అధికారులను అదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ..... జిల్లాకు ఘనమైన కీర్తి ఉందని, పరిపాలన అద్భుతంగా సాగుతుందన్నారు. అనేక విజయాలను సాధించామన్నారు. ఇది ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో సాధ్యమైనదన్నారు.ఆంధ్రుల పాలనలో ఒకనాడు గంజి కేంద్రాలు నడిచిన జిల్లాలో ఇయ్యాల స్వరాష్ట్ర పాలనలో పచ్చని పంటలు పారే వాగులతో పాలు గారే పరిస్థితి జిల్లాలో నేడు ఉందన్నారు.నాటి నేటి పరిస్థితులను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసి, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని అధికారులు, ఉద్యోగులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం అయ్యి విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. ప్రభుత్వం ప్రకటించిన నిధులు సరిపోకుంటే ఎమ్మెల్యేలు సొంతంగా భరించేలా అందరూ ఎమ్మెల్యేలతో మాట్లాడుతానన్నారు. ఉద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నపెగు బంధంను విడదీయరానిదన్నారు. పోరాటాలు, త్యాగాలతో ప్రజాస్వామ్య పంథాలో సాధించుకున్న తెలంగాణ పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని అట్టహాసంగా నిర్వహించాలని సూచించారు. అమరుల త్యాగాలు స్మరిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉత్సవాలు జరపాలన్నారు. 21 రోజుల పాటు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏరోజు ఎక్కడ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శాంత కుమారి ,జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ,కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా ఎస్పీ కే మనోహర్ మాట్లాడుతూ......సురక్షాదినోత్సవం రోజు ర్యాలీని కూడా ఏర్పాటు చేస్తామని, షీటీమ్, భరోస,సైబర్ నేరాలు, తెలంగాణ పోలీసుల ప్రతిభ గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

డిఎల్‌పిఓ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తా



నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామపంచాయతీలో సర్పంచి అని కూడా చూడకుండా ఫోటో కాలు లెక్కచేయకుండా డి ఎల్ పి ఓ బుధవారం వంగూరు మండల తుమ్మలపల్లి గ్రామపంచాయతీకి చేరుకొని గ్రామంలో ఉన్న సమస్యలపై ఎజెండా ఆయననే తయారు చేసి తీర్మానం చేశారు. ఇది ఎంతవరకు సమంజసం అని సర్పంచ్ ఆల్వాల్ రెడ్డి ప్రశ్నించారు. అధికార పార్టీ రాజకీయ ధోరణితో కొందరి వ్యక్తుల వల్ల పంచాయతీ కార్యదర్శిని తమ ఆధీనంలోకి తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహారం చేస్తూ సర్పంచికి సమాచారం ఇవ్వకుండానే తీర్మానం చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. సర్పంచిని అవమానపరిచి వారి విధులకు భంగం కలిగించినందుకు డీఎల్ పి ఓ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని వారు తెలిపారు. డిఎల్పిఓ అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.

గిరిజన తండాల అభివృద్దే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయం..



నవ తెలంగాణ- వెల్దండ

గిరిజన తండాల అభివృద్దే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని ఎం జి తండాలో బుధవారం రూ. 1.5 లక్షలతో నూతనంగా నిర్మించిన నీటి శుద్ధి కేంద్రాన్ని పొతేపల్లి ఎంపీటీసీ చిట్టి కాడురామ్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన తండా వాసులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విడతల వారిగా ఎంజి తండాను అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘుపతి నాయక్ , రేక్య నాయక్ ,దేస్య నాయక్ , శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,తండావాసులు , అభిమానులు పాల్గొన్నారు.

జూన్ 6న నాగర్ కర్నూల్ కి తరలిరావాలి : బీఆర్ఎస్

తాడూర్ : జూన్ 6న నాగర్ కర్నూల్ కి తరలిరావాలి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు యారా రమేష్ అన్నారు. బుధవారం ఇంద్రకల్ మేడి పూర్ ఆకు నెల్లికుదురు వివిధ గ్రామాలలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ అధ్యక్షుడు యార రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి ఆదేశాలకు జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి మన నాగర్ కర్నూల్ లో జిల్లా పార్టీ ఆఫీసు , ఆఫీసు మరియు కలెక్టర్ ఆఫీసు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంగా గ్రామాలను మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాడూరు మండల్ సింగిల్ విండో చైర్మన్ ఎండీ సమద్ పాషా, మండల్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ ,ఇంద్రకల్ గ్రామఎంపీటీసీ సబితారాజేందర్ రెడ్డి, రైతుబంధు మండలా ధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బాలావెంకటయ్య, నాయకులు సొంట శ్రీశైలం కృష్ణ మోహన్ రావు పాల్గోన్నారు.

జీపీ సిబ్బంది వేతనాల కోసం ప్రత్యేక గ్రాంట్ ఏర్పాటు చేయాలి



తెలకపల్లి : గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది వేతనాల కోసం ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ ను ఏర్పాటు చేసి నెలనెలా వేతనాలు చెల్లించాలని , జిపి కార్మికుల తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిపి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్ కు గ్రామ పంచాయతీ సిబ్బంది వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గోపాసు లక్ష్మణ్, లింగం, రామస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రోజువారీగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

తెలకపల్లి : ప్రతి మహిళా గ్రామ సంఘంలో రోజువారీగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని డిపిఎం వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య భవనంలో మండల మహిళా సమైక్య ప్రత్యేకమైన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 2 నుండి 22 తారీకు వరకు ఉత్సవాలు నిర్వహించాలని ప్రతిరోజు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూలు ప్రకారంగా కార్యక్రమాలు దిగ్విజయంగా మహిళలు అందరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కోశాధికారి అమృత ,ఏపిఎం నిరంజన్, సీసీలు నరసింహ, సుజాత, నిరంజన్, సుకునయ్య, రాములు మరియు ఈసీ మెంబర్లు కాశమ్మ, అలివేల, అప్సర్ బేగం, ఇందిరమ్మ. వాలి, కవిత పాల్గొన్నారు.

గాయపడిన సర్పంచుకు ఆర్థిక సాయం అందజేత



ఉప్పునుంతల : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో ఉప్పునుంతల మండలం సీబీ తండా గ్రామ సర్పంచ్ సేవ్య నాయక్ గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు చేస్తుండగా ప్రమాదవశాస్తూ ట్రాక్టర్ ట్రాలీ మీద నుంచి పడి పోయాడు. కాళ్ళ బొక్క ప్యాచర్ అయ్యింది.. ఈ విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు సర్పంచ్ల సంఘం ప్రెసిడెంట్ బాలు నాయక్, సీబీ తండకు వెళ్లి పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

స్వంత గూటికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు మహ మ్మద్ షబ్బీర్ బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా డీసిసి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరారు. వంశీకృష్ణ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ పార్టీని వీడి వెళ్ళిన ముఖ్య కార్యకర్తలంతా తిరిగి పార్టీలోకి రావాలని కోరారు.

సభాస్థలిని పరిశీలించిన ప్రభుత్వ విప్



కందనూలు : ఈ నెల 6న నాగర్ కర్నూల్ జిల్లాలో నూతనంగా నిర్మించిన తెలంగాణ భవన్, కలెక్టరేట్ ఆఫీస్, మరియు జిల్లా పోలీసు కార్యాలయం, ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అయిన కేసీఆర్ విచ్చేయుచున్న నేపథ్యంలో నాగర్ కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న బహిరంగసభ యొక్క స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్,అచ్చంపేట ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు వీరితో పాటు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ జక్కా రఘునందన్ రెడ్డి, జెడ్పి చైర్మన్ శాంతికుమారి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, జెడ్పిటీసీ రాంబాబు, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, వెంకయ్య, పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావు సభ విజయవంతం

- అచ్చంపేట ప్రజానీకానికి, రైతాంగానికి కృతజ్ఞతలు
- 2,300 కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు
- గృహలక్ష్మి పథకం క్రింద 5 వేల ఇండ్లు
- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేటలో బుధవారం దాదాపు 25 నుండి 30 వేల మందితో మంత్రి హరీష్‌రావు సభను విజయవంతం చేసిన అచ్చంపేట ప్రజానీకానికి, రైతాంగానికి, భారాసా కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, అభిమానులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాని అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం నాడు అచ్చంపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై వున్న నమ్మకం, కృష్ణా నది నీటితో రైతుల పాదాలు కడుగాతనన్న నాపై నమ్మకంతో, ప్రేమతో ప్రజలు, రైతులు సభకు హాజరై విజయవంతం చేశారని అన్నారు. ఊహకందని విధంగా అత్యాధునిక వైద్య సదుపాయాలతో వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మరియు దేశ రాజకీయాల్లో మన ముఖ్య మంత్రి కేసీఆర్ ముందడుగు వేస్తున్నారని అన్నారు. కోటి ఎకరాల మాగానికి నీరు అందిస్తానని మాట ఇచ్చి ఆచరణలో పెట్టి చూపించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రేరణ, మార్గదర్శకంలోనే ముందడుగు వేస్తూ అచ్చంపేట రైతులందరికి సాగునీటి అవసరాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2300 కోట్లతో ప్రాజెక్టులను మంజూరు చేయడంతో పాటు అచ్చంపేట నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకోసం కోట్లాది రూపాయలతో ప్రారంభోత్సవాలు, అచ్చంపేటకు నర్సింగ్, పాలిటెక్నిక్ కాలేజీల ఏర్పాటుకు గాను మంత్రి హరీష్‌రావును కోరగా సానుకూలంగా స్పందించి త్వరలో వాటిని మంజూరు చేస్తానని మంత్రి వాగ్దానం చేయడం జరిగిందని తెలిపారు. అచ్చంపేటను అన్ని రంగాలలో అభివృద్ధిలోకి తీసుకురావడమే నా అభిమతమని, ఇక్కడి రైతాంగానికి సాగునీరు అందించడమే నా శ్వాస, ధ్యాసే లక్ష్యంగా ఆలస్యంగాన్కైనా ఎలాంటి అడ్డంకులు లేకుండా ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉండి వెనుకడుగు వేయకుండా భావి తరాలకు చిరస్థాయిగా నిలిచేలా పనిచేస్తూ పోతున్నాని అన్నారు. రానున్న రోజుల్లో గృహలక్ష్మి పథకంలో భాగంగా 5 వేల ఇండ్లు సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే ఉప్పునుంతల మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి ప్రారంభంతో పాటు మరికొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరుకు మంత్రి గారు హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పైశాచి కానందంతో ప్రతపక్షాలు రాజకీయంగా నన్ను విమర్శలు చేస్తున్నారని, ప్రజల మద్దతు, దీవెనలు ఉన్నంత వరకు ప్రజా క్షేతంలోనే వుంటామని అన్నారు. జూన్ 6న సీఎం కేసీఆర్ సభను 80 వేల మందితో నిర్వహించుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎడ్ల నరసింహ్మ గౌడ్, రైతు సమన్వయ సమితీ జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, ఎంపీపి రామావత్ శాంతాబాయి లోక్యానాయక్, పదరా జడ్పిటిసి సభ్యులు రాంబాబు నాయక్, బిఆర్ఎస్ అచ్చంపేట పట్టణ అధ్యక్షులు పులిజాల రమేష్, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో డ్కెరెక్టర్ శంకర్ మాదిగ, కౌన్సిలర్ రమేష్ రావు పాల్గొన్నారు. .

జీవో నెంబర్ 60 ని అమలు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్లకు కనీస వేతనాల అమలు కోసం కలెక్టర్ వెంటనే చొరవ చూపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో దాదాపుగా 35 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనతో పని చేస్తున్న ఇప్పటివరకు వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం ఏమాత్రం చొరవ చూపలేదని ఆయన విమర్శించారు. కనీస వేతనాల జీవో వచ్చినప్పటికీ 330 పడకల జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి జీవో నెంబర్ 60 అమలు చేసి అదనపు సిబ్బందిని పెంచాలని కనీస సౌకర్యాలు కల్పించాలని ఆగస్టులో జీవో అమలు చేసి వేతనాలు పెంచమని చెబితే ఇద్దరు కాంట్రాక్టర్ల గొడవ మధ్య పది మాసాల వేతనం 16,500 కోల్పోయారని దీని మూలంగా కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు. కేవలం 32 మంది సిబ్బందితో 330 పడకల ఆసుపత్రిని ఏ విధంగా శుభ్రం చేస్తారని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ చూపి టెండర్ ప్రక్రియ తొందరగా ముగిసే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి కార్మికులకు రావాల్సిన 16,500 వేతనం వెంటనే వచ్చే విధంగా అదనపు సిబ్బందిని పెంచాలని కోరారు. వీటి అమలు కోసం జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ చూపి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ,కార్మికులు బాలకృష్ణమ్మ ,రాధ, అలివేల, నిరంజన్, గిరి, వెంకటేష్ ,శేఖర్ ,బాలకృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 5నుండి కల్వకుర్తి లో కేవీపీఎస్ రాష్ట్ర శిక్షణా తరగతులు : కేవీపీఎస్



నవతెలంగాణ - కందనూలు

జూన్ 5నుండి కల్వకుర్తి లో కేవీపీఎస్ రాష్ట్ర శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ఆధ్వర్యంలో విడుదల చేశారు.అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణా తరగతులు జూన్ 5 6 7 తేదీలలో నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి దాని స్థానంలో మనుస్మృతిని ప్రాచిన భారత రాజ్యాంగం గా ప్రవేశపెట్టజూస్తుందన్నారు ఆర్ఎస్ఎస్ కనుసనల్లోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా రిజర్వేషన్లు రద్దుకాబడి తద్వారా సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు మత విద్వేషాలు రెచ్చగొట్టి సమాజంలో అశాంతిని సృష్టించడం ద్వారా దేశ ప్రజల మధ్య విభజనను రెచ్చగొడుతుందన్నారు. నూతన విద్యా విధానం పేరిట రిజర్వేషన్లు రద్దు చేసి డబ్బులున్న కొందరికి ఉన్నత విద్యను అందిస్తూ తిరిగి మనువాద విద్యా విధానాన్ని ప్రవేశపెట్టజూస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపైన 300 రెట్లు దాడులు పెరిగాయని ఆయన వాపోయారు.రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని బిఆర్ఎస్ కార్యకర్తల ఫలహారంగా పంచుతుందని అర్హులైనటువంటి నిరుపేద దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత బందులో జరుగుతున్న అవినీతిపైన సమగ్ర దర్యాప్తు జరిపించి అవినీతికి పాల్పడిన నాయకులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. ఈ తరగతులను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్, బాల చంద్రయ్య, మైబుస్, నరసింహ, రాములు, కృష్ణయ్య, ఎల్లమ్మ రాములమ్మ పాల్గొన్నారు.

వేతనాల పెంపు కోసం వినూత్న నిరసన

కందనూలు : కాంట్రాక్టర్ల స్వలాభ కుట్రలతో నాగర్ కర్నూల్ ప్రభుత్వ దవాఖాన కార్మికులు దగా పడుతున్నారని జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ ఆరోపించారు.తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)నేతృత్వంలో భాగంగా నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సిబ్బంది కార్మికులు కనీస వేతనాలకు నోచుకోక పెట్టి చాకిరి గురవుతున్న కండ్లుండి కబోదిగ మారిన వైనం అంటూ కళ్లకు గంతలు కొట్టుకొని వినూత్న ఆందోళనకు దిగారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ ,నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి కార్మికులు అజ్మీర, మన్నెమ్మ, గౌరమ్మ , సంతోషి,రేణుక వెంకటమ్మ, మహేశ్వరి, అలివేల బురాన్ బి,అలివేలమ్మ గిరి బాలకృష్ణ నిరంజన్, రఘు తదితరులు పాల్గొన్నారు.



జూన్ 3 నుంచి జిల్లాలో బడిబాట : డీఈఓ



నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల పరిధిలో జూన్ నెల 3 నుంచి బడి బాట కార్యక్రమం ప్రారంభం కానున్నదని, జూన్ 17 వరకు స్పెషల్ ఎన్రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు డిఈవో గోవిందరాజులు బుధవారం సాయంత్రం ప్రకటనలో తెలిపారు. సోమవారం బడి బాటకు సంబంధించిన షెడ్యూల్?ను జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారులకు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు పంపించినట్లు ఆయన తెలిపారు. జూన్ 1న స్కూల్ లెవెల్?లో బడిబాట సన్నాహక సమావేశం నిర్వహించి.. జూన్ 3 నుంచి 9 వరకు అన్ని గ్రామాలు, ప్రాంతాల్లో ప్రత్యేక అడ్మిషన్ డ్రైవ్ చేపట్టాలని అధికారులకు డిఈవో సూచించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 11గంటల వరకు అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుందన్నారు. పిల్లలు సర్కారు బడిలో చేరేలా ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలతోపాటు డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. మన ఊరు మన బడి, ఇంగ్లిష్ మీడియం, ఎఫ్ఎల్ఎన్? తదితర సర్కారు స్కీమ్స్ గురించి తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు.

వీవో ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



నవ తెలంగాణ- వంగూరు

వీవో ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఐకెపి వీవోఏ ఉద్యోగుల సంఘం వంగూరు మండల అధ్యక్షులు మీసాల జంగయ్య అన్నారు. వంగూరు మండల కేంద్రంలో వీవోఏలు నిర్వహిక సమ్మెలో భాగంగా మీసాల జంగయ్య మాట్లాడుతూ 45 రోజులు అయినా తర్వాత ప్రభుత్వం మా డిమాండ్లు పరిష్కరించడంతో మేము సమ్మె విరమిస్తున్నామన్నారు. మాకు మద్దతుగా సిఐటియు నాయకులు బండపల్లి బాలస్వామి మాట్లాడుతూ నెల 15 రోజుల నుండి వీవోఏ లు సమ్మె చేపట్టి మా యొక్క సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వారికి బుధవారం నిమ్మరసం ఇచ్చి సమ్మెను విరమింప చేశారు . ఈ కారెక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బండపల్లి రామస్వామి ఉపాధ్యక్షురాలు సువర్ణ, కోశాధికారి రాజేందర్ ,సహాయ కార్యదర్శి లక్ష్మీ ,సభ్యులు రవి విష్ణు లక్ష్మమ్మ భాస్కర్ గంగా ,వీరయ్య ,సైదులు ,జ్యోతి ,సంధ్య పాల్గొన్నారు.

యువకులకు క్రికెట్ కిట్టు అందజేత..



నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని ఎం జీ కాలనీ తండా యువకులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రామవేందర్ రెడ్డి క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లా డుతూ.. యువకులు రాజకీయాల్లో రావాలని కోరారు. చేడుపొకడలకు పోకుండా భవిష్యత్ పై ఏకాగ్రత తో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు రఘుపతి నాయక్ , యువకులు పాల్గొన్నారు.

పోలు బాల్ రెడ్డికి ఘన నివాళి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలం పరిధలోని నక్కలపల్లి గ్రామంలో పోలు బాల్ రెడ్డి అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు. మృతుని నివాసానికి వెళ్లి భౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యపు విష్ణు వర్ధన్ రెడ్డి ,ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య ,చిన్నకార్పాముల గ్రామ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి ,నక్కలపల్లి గ్రామ అధ్యక్షుడు దార చెన్నయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట కృష్ణయ్య,ప్రతాప్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిండ్లల్లో ఒక్క రోజు గిరిజనులు గుర్తుకు రాలేదా ? : బీఎస్పీ



నవ తెలంగాణ కందనూలు

9ఏండ్లల్లో ఒక్క రోజు గిరిజనులు గుర్తుకు రాలేదా? అని బీఎస్పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డా. వెంకటేష్ చౌహాన్ నాయక్ అన్నారు. బీఎస్పీ బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ)ఆధ్వర్యంలో సింగల్ విండో మీటింగ్ హల్ లో, గిరిజన అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. వెంకటేష్ చౌహాన్ నాయక్ మాట్లాడుతూ 9ఏండ్లల్లో ఒక్క రోజు గిరిజనులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించ్చారు. పోడు రైతులకు సంకెళ్ళు వేసింది కేసీఆర్ కాదా అనీ నీలదీశారు. ఇప్పుడు ఎన్నికల కోసం పోడు రైతులకు పట్టాలు ఇస్తానని మరో మోసానికి తెర లేపుతున్నరని దుయ్యబట్టారు. సీఎం కెసిఆర్ కు ఎస్టీలపై ప్రేమ వుంటే ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఎందుకు ఖాళీగా ఉంటుందని గర్జించారు. తండాలు గ్రామ పంచాయతీలుగా చేసిన వాటి వల్ల ఎలాంటి ఉపయోగం లేదని విమర్శించారు. తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా చేసినప్పుడు మాత్రమే, గిరిజనులకు పూర్తి న్యాయం జరుగుతుందని తెలిపారు. గిరిజన బంధు జాడ తెలియడం లేదని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో గిరిజనులు అంత బీఎస్పీ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ దేవరకొండ అసెంబ్లీ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్, బివిఎఫ్ రాష్ట్ర కో- కన్వీనర్ బాబు నాయక్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఇంచార్జ్ కోనేటి సుజాత, పీయూ జేఏసీ నాయకుడు రూప్ సింగ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కందికంటి విజయ్, పసుపుల రామకృష్ణ, జిల్లా ఇంచార్జ్ బీసమొల్ల యోసెఫ్, జిల్లా అధ్యక్షులు కారంగి బ్రహ్మయ్య, మహిళ జోనల్ కన్వీనర్ రాములక్క, జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్, నాయకులు పృథ్వీ రాజ్, కళ్యాణ్, మహేష్ యాదవ్, దాస్ ముదిరాజ్, కొట్ర బాలు, కృష్ణ రజక, లక్ష్మణ్, శివ శంకర్, మోగులాల్, బాలనాగులు, ఆనంద్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలో బిజ్వార్ భజన మండలి



ఊట్కూర్ : హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే అఖండ హరినామ సంకీర్తనలో ఊట్కూర్ మండలంలోని బిజ్వార్ గ్రామ పడమటి ఆంజనేయ స్వామి భజన మండలి పాల్గొన్నట్లు భజన మండలి అధ్యక్షుడు డి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు 8 సార్లు ఈ అఖండ హరినామ సంకీర్తనంలో పాల్గొని భజన చేయడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ అవకాశం కల్పించిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారికీ ధన్యవాదాలు తెలిపారు. భజన చేయడం వల్ల వ్యక్తిలో సుగుణాలు అలవడుతాయని అన్నారు. మన సంస్కృతీ,సాంప్రదాయాలు కాపాడుటకు భజన తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.నర్సింహా, వెంకప్ప గౌడ్,వెంకటప్ప,నాగి రెడ్డి, మారుతి, శివారెడ్డి, ఆంజనేయులు,రాజమురీ, తిమ్మాప్ప, లక్ష్మీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై.. చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం ఓ హెూటల్లో తమపై ఆకారణంగా మారణాయుధాలతో హత్యాయత్నానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ధరూర్ గ్రామస్తులతో కలసి జిల్లా ఎస్పీకీ ఫిర్యాదు చేశారు. దాదాపు ముప్పై మందితో మాపై దాడికి పాల్పడ్డారని, అలాగే వారికి ప్రోత్సాహం అందించి తమపై హత్యాయత్నానికి ప్రేరేపించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రంజిత్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

దాడికి ఖండన..



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా : అధికార బీఆర్ఎస్ గుండాలు నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయం పై దాడి , ఇంటి దగ్గరికి వెళ్లి కారుని ధ్వంసం చేసిన ఘటన బుధవారం గద్వాలలో చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎం సి కేశవరావు నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌ని కలిసి పార్టీ కార్యాలయం ,అలాగే ఇంటి దగ్గర ధ్వంసమైన కారును పరిశీలించి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ చేసి మేము మీకు తోడుగా ఉన్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేకనే నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంపై దాడి చేశారన్నారు. నడిగడ్డలో గత కొన్ని సంవత్సరాలుగా బహుజన వాదం బలపడనందుకు బహుజనుల ఎదుగుదలను రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే ఎమ్మెల్యే అనుచరులతో దాడులు చేయిస్తున్నారన్నారు. ఇది కేవలం గొంగళ్ల రంజిత్ కుమార్ పై దాడిగా పరిగణించరాదని, ఇది ప్రతి బహుజనుడిపై జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతి బహుజనుడు రాజకీయంగా ఎదగాలనే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కృషి చేస్తున్నారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి ఎంజి కృష్ణ , గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ రాజు,గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సీసాల వెంకటరెడ్డి ,ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్ తదితరులు ఉన్నారు.

దాడిని ఖండించిన బీఎస్పీ నాయకులు



అలంపూర్ : నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయం పై గొంగళ్ల రంజిత్ కుమార్ ఇంటి దగ్గరికి వెళ్లి కారుని ధ్వంసం చేసిన అధికార పార్టీ గుండాల పై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బీ .మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో బహుజన వాదం బలపడినందు వల్ల రాజకీయంగా ఎదుర్కొలేక ఇనుప రాడ్లు, కర్రలతో కార్యాలయం పై ఎమ్మెల్యే క్రిష్ణమోహన్ రెడ్డి అనుచరులు దాడి చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో గుండాయిజం మొదలుపెట్టారని, నడిగడ్డలో మార్పు మొదలైందనే అక్కసు, ఆధిపత్య కులలు నడిగడ్డలో గత కొన్ని సంవత్సరాలుగా బహుజనుల ఎదుగుదలను రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక దాడులు చేస్తున్నారన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ బహుజన వాదం కోసం పోరాడే ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీసీ, ఎస్సీ, ఎస్టీ అందరూ ఏకమై ఈ గడిల పాలన కూలదోస్తామని, నడిగడ్డను బహుజనుల గడ్డగా మారుస్తామని అన్నారు. అలంపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మధు గౌడ్, అలంపూర్ మండల అధ్యక్షులు నాగరాజు, రాజోలి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, మానవపాడు మండల అధ్యక్షుడు కరెంటు రవి, మండల కార్యదర్శి శాంత కుమార్, మండల కన్వీనర్ జలంధర్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ధరూర్ : గద్వాల్ నియోజకవర్గంలోని కేటీదొడ్డి మండలంలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన బోయకర్రెప్ప మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరు బాబు వెంటనే బాధితుడి ఇంటికి చేరుకొని భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబసభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసి అంత్యక్రియల నిమిత్తం రూ.5000వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు నాగరాజు, కర్రెప్ప , వీరన్న , ఆంజనేయులు, గోవిందు , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : అదనపు కలెక్టర్



నారాయణపేట టౌన్ : క్యాన్సర్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్ అన్నారు. ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుంచి ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్ మాట్లాడుతూ పొగాకు తినడం వలన క్యాన్సర్ బారిన పడటం ఖాయం అని, క్యాన్సర్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. దేశంలో కాన్సర్ రావడానికి పొగాకు కారణం అని, పొగాకు అన్ని రకాలుగా ప్రమాదకరం. క్యాన్సర్ పై ప్రభుత్వం, స్వచ్చంద సంస్థలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. క్యాన్సర్ అనేక రకలలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాం మనోహర్ రావు, డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, భిక్షపతి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి పునరంకితం కావాలి

- మంత్రి సింగిరెడ్డినిరంజన్‌రెడ్డి
- జూన్ 2 నుంచి 22 వరకు తెలంగాణ దశాబ్దీ ఉత్సవాలు




ధరూర్ : ప్రతిఒక్కరూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి పునరంకితం కావాలని, రేపటి తరాలకు స్ఫూర్తి నింపడానికి తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుంచి 22 వరకు దశాబ్దీ ఉత్సవాలు నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గద్వాల సమీపంలోని సిఎన్జి ఫంక్షన్ హాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల లో తెలంగాణలోని వివిధ రంగాలలో సాధించిన అభివృద్ధిని తెలుపుతూ ప్రతి శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తెలంగాణ గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన ప్రగతిపై ప్రజలకు వివరించాలని, చర్చ జరిపి ప్రణాళిక బద్ధంగా 21 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే దశాబ్దీ ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, మహిళలు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. జూన్ 3 న జరిగే వ్యవసాయ దినోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతు సమీకరణ, డప్పు, వాయిద్యాల తో ఎడ్లబండ్లపై ర్యాలీగా వెళ్లి జాతీయగీతంతో కార్యక్రామాన్ని మొదలు పెట్టి రైతులకు అర్థమయ్యే విధంగా సందేశం ఉండాలని, రైతులను మాట్లాడించాలని. ఏ రంగంలోనైనా ప్రగతి పూర్వం ఎలా ఉంది.. తెలంగాణ వచ్చాక ఎలా ఉందనే అంశాలపై మాట్లాడాలన్నారు. అన్ని శాఖల అభివృద్ధిపై ఉత్సవాల్లో వివరిం చాలన్నారు. రైతు వేదికలను అందంగా అలంకరించి వ్యవసాయ శాఖ సాధించిన ప్రగతిని రైతులకు వివరించాలని తెలిపారు. వెయ్యి మంది రైతులు హాజరయ్యేల చూడాలన్నారు. బతుకమ్మలతో ఊరేగింపుగా వెళ్లి మత్స్యకారులు చెరువుల దగ్గర కట్ట మైసమ్మ పూజలు నిర్వహించి ఉత్సవాలు జరుపుకోవాలని అక్కడే వేయి మందికి భోజన వసతి కల్పించాలన్నారు. విద్యా దినోత్సవం నిర్వహించా లన్నారు.విద్యార్థులకు తెలంగాణా స్ఫూర్తి అర్థమయ్యేలా వివరిం చాలని, విద్యార్థులచే వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేయాలని పేర్కొన్నారు.చివరి రోజు అమరులకు నివాళులర్పించాలని అన్నారు. జెడ్పీ చైర్మన్ సరిత మాట్లాడుతూ దశాబ్దీ ఉత్సవాలు తెలంగాణ ప్రజలకు పండుగ వంటిది అన్నారు. మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్దీ ఉత్సవాలలో రూపొందించిన క్యాలెండర్ ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని ఉత్సవాలను నిర్వహిం చాలని సూచించారు. డీఏవో గోవింద నాయక్ రైతు వేదికలను ముస్తాబు చేసి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వారి ఆధ్వర్యంలో రైతులను ఆహ్వానించి దశాబ్దీ ఉత్సవాలపై వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి ముఖ్య కారకులైన పత్రికా సోదరులు వారి అభిప్రాయం తెలపాలని మంత్రి కోరగా సీనియర్ జర్నలిస్టు ముకుందరావు మాట్లాడుతూ నాడు తెల ంగాణ ఉద్యమం నుంచి తెలంగాణ వచ్చేవరకు విలేఖరులు పాత్రపై వివరించారు. సీఎం కే. చంద్రశేఖర్‌రావు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఈ సమావేశంలో ఎస్పీ సృజన, ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్ రెడ్డి, డాక్టర్ అబ్రహం,గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్, ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథం, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్,ఆర్డీవో రాములు, మున్సిపల్ చైర్మన్‌లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, పంచాయతీకార్యదర్శులు, డీఎల్‌పీఓ వెంకట్ రెడ్డి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పండుగలా ఉత్సవాలను నిర్వహించాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జిల్లాలో అన్ని రంగాల్లో జరిగిన ప్రగతి చాటేలా పండుగలా దశాబ్ది వేడుకలను నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రజా వాణి సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై ప్రెస్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 9 సంవత్సరాల స్వయం పాలన పూర్తి చేసుకోని 10వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజుల పాటు వైభవంగా వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర దశాబ్ది వేడుకల గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా మన తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను వివరించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా వేడుకలు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో ఎంపీడీఓ, తాహసీల్దార్, ఎం.పీ ఓ, ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద లబ్ధిచేకూరిన లబ్ధిదారుల వివరాలు గ్రామాల వారీగా నివేదిక తయారు చేయాలని సూచించారు. సంక్షేమ సంబురాలు సందర్భగా గొర్రెల పంపిణీ రెండవ విడత ప్రారంభిస్తామని అన్నారు. ప్రస్తుతం సాధించిన విజయాలు అర్థమయ్యే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు చేసిన మేలు, వారికి కల్గిన లబ్ధి వివరాలు గ్రామాల వారిగా ఫ్లెక్సీలు, పోస్టర్లు రైతు వేదికలతో పాటు గ్రామాల్లో ముఖ్య ప్రదేశాలో ప్రదర్శించాలని అన్నారు. సాగునీటి దినోత్సవం సందర్భంగా గతంలో ఉన్న ఆయకట్టు, ప్రస్తుత పరిస్థితి, అదనపు తూములు, చెరువులు, చెక్ డ్యాంల సంపూర్ణ సమాచారం అందించాలని అన్నారు. సంక్షేమ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు కల్గిన లబ్ధి వరాలతో ప్రతి గ్రామంలో పోస్టర్‌లు ఏర్పాటు చేయాలని, గ్రామాల వారీగా లబ్ధిదారుల వివరాలు ప్రజా ప్రతినిధులకు అందించాలని కోరారు. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాల్లో మారిన స్వరూపం, పెరిగిన పచ్చదనం, మౌలిక వసతులు తెలియజేస్తూ.. గ్రామాల వారీగా నాడు - నేడు పరిస్థితుల ఫొటోలు ప్రదర్శించాలని అన్నారు.

జోగులాంబ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



అలంపూర్ : జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంను బుధవారం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, దేవాదాయ-ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ జి. శ్రీనివాస రాజు, ఆలయ కార్యనిర్వాహణాధికారి పురెందర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన ధర్మకర్తల మండలి సభ్యులుగా 14 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో చిన్న కృష్ణయ్య, చంద్రకళ, వెంకటనారాయణ రెడ్డి, రఘు, ధనుంజయ, బీ. సత్యన్న, వెంకటేశ్వర రెడ్డి, చాకలి వెంకటేశ్వర్లు, బి. అంపయ్య, గొల్ల కేశన్న, అడివప్ప, కే. సత్యనారాయణ, కే. రమేష్ బాబు, యం. సురేఖ సభ్యులుగా, ఆలయ ముఖ్య అర్చకులు ఎక్స్ అఫిషియో సభ్యులు డీ. ఆనంద్ శర్మ, ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సభ్యులు సి. చంద్రకళ, కే. వెంకటేశ్వర రెడ్డి, చైర్మన్‌గా బీ.చిన్న కృష్ణయ్య పేరును ప్రతిపాదించగా సభ్యులందరూ దీనికి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథు లుగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, బీఆర్ఎస్ ఢిల్లీలో తెలం గాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి మంధా జగన్నాథం, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ మనోరమ వెంకటేష్ , వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, ఎంపీపీ బేగం గోకారి, జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్, ఆలయ మాజీ చైర్మన్లు, ధర్మకర్తలు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్



ధరూరు : జిల్లా పరిశ్రమలకు అనుమతులు సకాలంలో ఇవ్వాలని అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కల్లెక్టరేట్ సమావేశం హాల్‌లో టీ ఎస్ ఐ పాస్ , డీ ఐ పీసీ పై పరిశ్రమల శాఖ, ఆర్ డీ ఓ, ఎస్సీ కార్పోరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టి ప్రైడ్ పథకం కింద 13 మంది ఎస్సి , ఎస్టీ లబ్ధిరులకు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకం కింద పురుషులకు 35 శాతం, స్త్రీల కు 45 శాతం సబ్సిడీ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. లాభ దాయక మైన పరిశ్రమలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డీ ఓ రాములు , జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రమేష్ బాబు, ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డి, ఆర్ టీ ఓ పురషోతం రెడ్డి, డిక్కీ కో ఆర్డినేటర్ సోమశేఖర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రైతు బీమా చెక్కు అందజేత

ధరూరు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండలం పరిధిలోని ఇర్కిచేడు గ్రామానికి చెందిన ఆంజనేయులు మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులైన భార్య ఈశ్వరమ్మ కు ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా ఐదు లక్షల చెక్కును అందజేశారు. ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భగవంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, జంగిలప్ప, నాగన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు .

అంటరానితనం నిర్మూలనకు కృషి



ఊట్కూర్ : అంటరానితనం, కులవివక్షతను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులు అన్నారు. బుధవారం ప్రతినెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవంలో భాగంగా మండల కేంద్రమైన ఊట్కూరులో ప్రజల పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కులవివక్షత ఉండేదని.. ప్రస్తుతం అక్కడక్కడ గ్రామాల్లో అసమానతలు, అంటరానితం, ,కుల వివక్షతను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ,ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాల్లో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని కులాలకు చెందిన వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానం, పీ ఓ ఏ చట్టం), పీసీ ఆర్ హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు విధానంపై అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష, అంటరానితనం, దళితుల భూవివాదాలు , మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు, కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.అంటరానితనం నేరమని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్య ప్రకాశ్‌రెడ్డి, ఆర్ఐ రాఘవేంద్ర రెడ్డి , వీఆర్ఏ రాజప్ప , భీమ్ రావు ,పంచాయత్ కార్యదర్శి సుమ రెడ్డి , పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు , నాయకులు లక్ష్మారెడ్డి , అధికారులు, గ్రామస్తులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే..



ఊట్కూర్ : మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో బుధవారం జరిగిన వివాహ వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,గ్రామ పెద్దలు , వధూవరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ఇంకొకరి ప్రాణాల్ని కాపాడుతుంది

- డాక్టర్ కందుకూరి అశోక్ కుమార్

నర్వ : ఒకరు చేసిన రక్తదానం ఇంకొకరి ప్రాణాల్ని కాపాడుతుందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ కందుకూరి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం నర్వ మండలంలోని రాయికోడు గ్రామానికి చెందిన కందుకూరి అంజమ్మ మ్యాతరి వెంకటయ్య ఇద్దరూ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. వారికి ప్లేట్లెట్స్ తగ్గిపోవడంతో తక్షణమే రక్తాన్ని ఎక్కించాలని డాక్టర్లు సూచించారు. దీంతో పేషెంట్ల కుటుంబ సభ్యులు కే అంజి, ఎం.ఆంజనేయులు ఈ విషయాన్ని డాక్టర్ అశోక్‌కుమార్‌కు వివరించారు. తక్షణమే ఆయన ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరిశీలించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ అధికారులతో మాట్లాడి ఇద్దరికీ అవసరమైన గ్రూపుల రక్తాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న కుటుంబ సభ్యులు డాక్టర్ అశోక్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు.

